GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 282 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 01-06-2024 | పేజీలు : 3

## కేసీఆర్ ఇంటికి ప్రభుత్వ ప్రతినిధులు

**టి మీడియా, మే 31,హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో నందినగర్‌లోని కేసీఆర్ ఇంటికి ప్రభుత్వ ప్రతినిధులు వేణుగోపాల్, అర్విందర్ సింగ్ వెళ్లారు. ఆవిర్భావ వేడుకలకు ఆయనను ఆహ్వానించిన అనంతరం కేసీఆర్ నివాసం బయట వారు మీడియాతో మాట్లాడుతూ ఆహ్వాన పత్రికను అందించడంతో పాటు కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖను కూడా అందించినట్లు చెప్పారు. ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఉందని%ా% అందుకే ఆహ్వానించినట్లు చెప్పారు. ఆహ్వానం పట్ల కేసీఆర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో%ా% ఉద్యమనేతగా ఆయనను ఆహ్వానించామన్నారు. ఈ వేడుకలలో కేసీఆర్ భాగస్వాములు అవుతారని భావిస్తున్నట్లు తెలిపారు. కాగా, విపక్షనేతగా, ఉద్యమ భాగస్వామిగా కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

### తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు..

# భారీ ఏర్పాట్లు

## -కనివినీ ఎరగని రీతిలో సెలబ్రేషన్స్‌కు ప్లాన్

**టి మీడియా,మే 31,హైదరాబాద్ :**

జూన్ రెండున నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. అందుకు సంబంధించిన పనులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. గౌరవ వందన సమర్పణ కోసం రిహార్సల్స్ చేస్తున్నారు పోలీసులు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతోన్న ఏర్పాట్లను పరిశీలించారు సీఎస్ శాంతకుమారి, డీజీపీ రవిగుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి. వీవీఐపీలు వస్తుండటంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. పరేడ్ గ్రౌండ్స్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను బాంబ్‌స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌తో జల్లెడ పతున్నారు.ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో భారీ టెంట్ల తోపాటు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక లాంజ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. జూన్ రెండున ఉదయం, సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించబోతోంది తెలంగాణ ప్రభుత్వం. జూన్ రెండున ఉదయం 10గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి చేసే జాతీయ పతాకం ఆవిష్కరణతో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు సీఎస్ శాంతకుమారి. అదేరోజు ట్యాంక్‌బండ్‌పై 5వేలమందితో ఫ్లాగ్ వాక్ నిర్వహించబోతున్నట్టు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో అతిరథ మహారథులను ఆహ్వానించింది. కాంగ్రెస్ అగ్రనేత సోనియా పాల్గొననున్నారు. సీఎం జెండా ఆవిష్కరణ అనంతరం ఆమె ప్రసంగించనున్నారు. ఇక, ఈ



వేడుకలకు హాజరు కావాల్సిందిగా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వయంగా రేవంత్‌రెడ్డి ఆహ్వాన లేఖ రాయడం విశేషం. ఈ వ్యక్తిగత లేఖను స్వయంగా కేసీఆర్‌కు అందించాలని%ా% ప్రొటోకాల్ సలహాదారుకు సూచించడం మరో విశేషం. అలాగే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు వివిధ పార్టీల ముఖ్యనేతలకు కూడా ఆహ్వానాలు పంపింది తెలంగాణ ప్రభుత్వం.ఆ వేడుకల్లో తెలంగాణ గీతాన్ని అవిష్కరించనున్నారు. అందె శ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని.. రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రులు, పార్టీ సీనియర్లతో సహా మిత్రపక్షాలతో సమావేశమైన రేవంత్.. పలు సూచనలు స్వీకరించారు. రెండున్నర నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ సిద్ధమైనా.. ప్రభుత్వ కార్యక్రమాల్లో మూడు చరణాలతో కూడిన రెండున్నర నిమిషాల గీతమే ఉపయోగిస్తారు. కీరవాణి నేతృత్వంలో గాయనీగాయకులు పాడిన గీతం.. అందరినీ అలరించింది.

# 7, 8న ప్రపంచ వరి సదస్సు

## • మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**టి మీడియా,మే 31,హైదరాబాద్ :**



జూన్ నెల 7, 8వ తేదీలలో హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో జరిగే ప్రపంచ వరి సదస్సుకు సన్నహాలు ముమ్మరం చేస్తున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సును నిర్వహిస్తున్న అంతర్జాతీయ పంటల సంస్థ ( కాలిఫోర్నియా, అమెరికా) డైరెక్టర్ మెర్సిడెజ్ జోన్స్ తో పాటు స్థానిక నిర్వహకులు అయిన ప్రొ. అల్దాస్ జానయ్య నేడు (మే 31) వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సదస్సుకు సంబంధించిన నిర్వహణ అంశాలు వివరించారు. ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశీ వరి ధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతో పాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (పిలిప్పైన్స్) నుంచి ప్రముఖ వరి శాస్త్రవేత్తలు, దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు మరో 150 మంది వరి ఎగుమతిదారులు, వరి విత్తన కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొంటున్నట్టు తెలిపారు. వీరితో పాటు రాష్ట్రంలోని దాదాపు 30 మంది అభ్యుదయ రైతులు, 30 మంది రైస్ మిల్లర్లు కూడా పాల్గొంటున్నారు. ఇంకా ఈ సదస్సులో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ %డ% ఇండస్ట్రీస్ కూడా భాగస్వామ్యం పంచుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ఎగుమతిదారులకు ఇది ఒక మంచి సువర్ణావకాశమన్నారు. ఈ సదస్సులో మన దేశీయ వరి ఎగుమతిదారులు, ఇతర దేశాల నుండి వచ్చే ధాన్యం దిగుమతిదారులతో నేరుగా సంప్రదింపులు జరిపుకొనే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మనం ఎగుమతిచేసే వరిధాన్యం అనేది ఇతర దేశాల దిగుమతిదారులకు అనుకూలంగా ఉన్నాయా, లేదా అని తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఏఏ దేశాలలో ఏ రకం వరి దిగుమతులకు డిమాండ్ ఉన్నది. ఎలాంటి నాణ్యతగల వరి రకాలు మన దేశం నుండి ఎగుమతిఅవుతున్నాయి అనే విషయాలు తెలుసుకునే అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుంది. దీంతోపాటు ఎలాంటి అధునాతనమైన రైస్ మిల్లర్లు వాడి ఎగుమతికి కావాల్సిన నాణ్యతను పాటించేవిధంగా రైస్ మిల్లర్లకు అవగాహన చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా వరిపండించే అభ్యుదయ రైతులు, ఎలాంటి యాజమాన్య పద్దతులు పాటించి ఏ రకం వరి పండించినట్టయితే ఎగుమతికి అనుకూలమైన ధాన్యాన్ని పండించవచ్చొ తెలుసుకునే అవకాశం ఉంటుందని మంత్రిగారు పేర్కొన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ వరి సంస్థ నుండి పాల్గొనే శాస్త్రవేత్తల నుండి విత్తనోత్పత్తిలో అందుబాటులో ఉన్న అధునాతన పరిజ్ఞానాన్ని విత్తన పరిశ్రమ ప్రతినిధులు, అభ్యుదయ రైతులు తెలుసుకునే అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుంది. ఈ సదస్సులో భాగంగా దాదాపు 20 మంది విదేశీ, దేశీయ పరిశ్రమలు వారివారి ఉత్పత్తులను, ఎగుమతులకు అనుగుణమైన వరి రకాలను ప్రదర్శిస్తారు. ఈ సమాచారం ఇటు రైతులకు, దేశీయ వరి ఎగుమతిదారులకు ఎంతో ఉపయోగకరం. అందువలన మొట్టమొదటిసారిగా భారతదేశంలో నిర్వహించే ఈ ప్రపంచ వరి సదస్సులో ఇటు వరి విత్తన పరిశ్రమ ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, వరి ఎగుమతిదారులతో పాటు వివిధ ఆహార ఉత్పత్తుల పరిశ్రమల ప్రతినిధులు కూడా పెద్దఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.



### జూన్ 2న తీహార్ జైలులో

# సరెండర్ అవుతున్నా

## ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్

**టి మీడియా, మే 31,న్యూఢిల్లీ :**

జూన్ 2వ తేదీన తీహార్ జైలులో సరెండర్ అవుతున్నట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ శుక్రవారం ఓ వీడియో రిలీజ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చిన కేజ్రీవాల్ .. జూన్ రెండో తేదీన సరెండర్ కానున్నట్లు ప్రకటించారు. మళ్లీ తీహార్ జైలుకు వెళుతున్నట్లు తెలిపారు. లిక్కర్ స్కామ్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో కేజ్రీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో %ా% తమ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ పెట్టుకున్నారు. ఆయనకు 21 రోజుల తాత్కాలిక బెయిల్‌ను సుప్రీం జారీ చేసింది. ఆ బెయిల్ గడువు జూన్ ఒకటో తేదీతో ముగుస్తుంది.

### జైల్లో ఎన్నో విధాలుగా వేధించారు : కేజ్రీవాల్

బెయిల్‌ను పొడిగించాలని కేజ్రీవాల్ పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీం కోర్టు రిజిస్ట్రీ స్వీకరించలేదు. దేశాన్ని నియంతృత్వం నుంచి రక్షించేందుకు మళ్లీ జైలుకు వెళ్లనున్నట్లు కేజ్రీ వెల్లడించారు. మళ్లీ జైలుకు వెళ్తే తనను ఎన్ని రోజులు బంధిస్తారో తెలియదన్నారు. జైలులో ఉన్నప్పుడు తనను ఎన్నో విధాలుగా వేధించినట్లు ఆరోపించారు. తనకు మెడిసిన్ ఇవ్వడం ఆపేశారన్నారు. జైలుకు వెళ్లేముందు తన బరువు 70 కేజీలు అని, ఇప్పుడు 64 కేజీలకు చేరుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. జైలు నుంచి రిలీజైన తర్వాత కూడా ఇంకా బరువు పెరగలేదన్నారు. తమ సర్కారు అమలు చేస్తున్న అన్ని స్కీమ్‌లు యధాతథంగా ఉంటాయని కేజ్రీవాల్ వివరించారు.

# ఐటి శాఖ 1100 కోట్లు సీజ్..

## గత ఎన్నికలతో పోల్చితే 182 శాతం ఎక్కువ

**టి మీడియా, మే 31,న్యూఢిల్లీ :**




లోక్‌సభ ఎన్నికలు జూన్ 1వ తేదీన 7వ దశ పోలింగ్‌తో ముగియనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి నిన్న(మే 30వ తేదీ)తో తెరపడింది. ఇక ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి మే 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ఐటీ సోదాల్లో రూ.1100 కోట్ల రూపాయలను ఐటి (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్) శాఖ సీజ్ చేసింది. భారీ మొత్తంలో బంగారాన్ని కూడా అధికారులు సీజ్ చేశారు. అయితే గత లోక్‌సభ (2019) ఎన్నికల్లో ఐటి శాఖ అధికారులు 390 కోట్ల రూపాయల నగదును సీజ్ చేసింది. 2019 ఎన్నికలతో పోల్చితే ఈ ఏడాది 2024 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు విలువ దాదాపు 182 శాతం అధికమని అధికారులు చెప్పారు. ఈ ఏడాది మార్చి 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఐటి శాఖ అధికారులు అన్ని రాష్ట్రాల్లోనూ సోదాలు, తనిఖీలు చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థులు.. ఓటర్లను ప్రభావితం చేసేందుకు వాడుతున్న డబ్బును ఐటి అధికారులు సీజ్ చేశారు. తమిళనాడులో రూ. 150 కోట్ల రూపాయల్ని ఐటి శాఖ సీజ్ చేసింది. ఇక తెలంగాణ, ఒడిశా, ఏపీ సహా పలు రాష్ట్రాల్లో కలిపి దాదాపు వంద కోట్ల రూపాయల వరకు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

### ఢిల్లీ-శ్రీనగర్ విమానానికి

# బాంబు బెదిరింపులు

**టి మీడియా, మే 31,హైదరాబాద్ :**




విమానంలో బాంబు ఉందంటూ కొందరు ఆకతాయిలు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే కాలంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీని వల్ల సిబ్బందితోపాటు, ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. తాజాగా ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళ్తున్న విమానానికి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సుమారు 177 మంది ప్రయాణికులతో విస్తారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన యు కె-611 విమానం ఢిల్లీ నుంచి శ్రీనగర్ బయల్దేరింది. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఫోన్ కాల్‌తో విమాన సిబ్బంది, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విమానం శుక్రవారం తెల్లవారుజామున 12:10 గంటల సమయంలో శ్రీనగర్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. వెంటనే అధికారులు రంగంలోకి దిగి ప్రొటోకాల్‌ను అనుసరించి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే తనిఖీల్లో వారికి ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలు కనిపించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు విమానాశ్రయ అధికారులు తెలిపారు. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. మరోవైపు బాంబు బెదిరింపు కాల్ నేపథ్యంలో శ్రీనగర్ విమానాశ్రయంలో సుమారు రెండు గంటల పాటు విమాన రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ప్రస్తుతం అన్ని విమాన సర్వీసులు ప్రారంభమైనట్లు అధికారులు వెల్లడించారు.

# నీటి సమస్యను తీర్చాలని కేజ్రీవాల్ కేంద్రానికి విజ్ఞప్తి

**టి మీడియా, మే 31,న్యూఢిల్లీ :**



దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు మండుతున్నాయి. గురువారం కొన్ని ప్రాంతాల్లో అత్యధికంగా 47 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఆ రాష్ట్రంలో ఎండలు మండుతుంటే తాగేందుకు నీరులేక అక్కడి జనం అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ నీటి కష్టాలను తీర్చమని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అలాగే నీటి ఎద్దడిని తీర్చడానికి ఉత్తరప్రదేశ్, హర్యానా ప్రభుత్వాలను సహాయం చేయమని కేజ్రీవాల్ కోరారు. ముఖ్యంగా ఈ అంశంపై బిజెపి రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయాలని కేజ్రీవాల్ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజికమాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఈ మండుతున్న వేడిలో నీటి డిమాండ్ బాగా పెరిగింది. ఇక ఢిల్లీకి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నీరు కూడా తగ్గిపోయింది. అంటే డిమాండ్ బాగా పెరిగి సరఫరా తగ్గిపోయింది. మనమందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. ఈ సమయంలో బిజెపి సహచరులు మాకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు. దీనివల్ల సమస్య పరిష్కారం కాదు. ఈ సమయంలో రాజకీయాలు చేయకండి అని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. బిజెపి హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని తమ ప్రభుత్వాలతో మాట్లాడి ఢిల్లీకి నెలరోజులపాటు నీళ్లిస్తే.. ఢిల్లీ ప్రజలు బిజెపిని ఎంతో అభినందిస్తారు.' అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దక్షిణ ఢిల్లీలోని రాజు పార్క్ నివాసి పుష్ప మాట్లాడుతూ.. 'మేమంతా నీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నాము. మేము ప్రభుత్వ ట్యాంకర్‌ను ఆర్డర్ చేస్తే అది రావడానికి సుమారు 20 రోజులు పడుతుంది. ప్రైవేట్ ట్యాంకర్‌కు ఆర్డర్ చేస్తే రూ. 1800 నుంచి 2000 రూపాయల వరకు చెల్లించాలి.' అని ఆమె అన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి మహిళా కార్యకర్తలు మంగళవారం రాత్రి ఢిల్లీ నీటిశాఖా మంత్రి అతిషి నివాసం ఎదుట నిరసన చేశారు.

# అగ్నిగుండంలా ఢిల్లీ

## 108 డిగ్రీల జ్వరంతో వ్యక్తి మృతి

**టి మీడియా, మే 31,న్యూఢిల్లీ :**




న్యూఢిల్లీ అగ్నిగుండాన్ని తలపిస్తోంది. వడగాల్పులతో మండిపోతోంది. వడదెబ్బ తగిలి ఓ మధ్య వయస్సు వ్యక్తి మృతి చెందాడు. అయితే అతడి శరీర ఉష్ణోగ్రతను చూసి డాక్టర్లు ఆశ్చర్యపోయారు. అతని శరీర ఉష్ణోగ్రత సాధారణం కంటే 10 డిగ్రీలు ఎక్కువగా (108 డిగ్రీలు) ఉండటం గమనార్హం..! సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటన వివరాలను రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి డాక్టర్ రాజేశ్ శుక్లా వెల్లడించారు.బిహార్‌లోని దర్భాంగా పట్టణానికి చెందిన 40 ఏళ్ల వ్యక్తి సోమవారం ఢిల్లీలో వడదెబ్బకు గురయ్యారు. వెంటనే ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చేరారు. ఆయన శరీర ఉష్ణోగ్రత 108 డిగ్రీ ఫారన్‌హీట్‌కు చేరుకోవడం చూసి ఆందోళనకు గురయ్యాం. ఆయనను ఎలాగైనా కాపాడాలని శతథా ప్రయత్నించాం. కానీ శరీరంలో అతివేడి కారణంగా ఆయన మూత్రపిండాలు, కాలేయం విఫలమయ్యాయి. ఇలా వెంటవెంటనే పలు అవయవాలు వైఫల్యం చెందడంతో ఆయన కన్నుమూశారు' అని డాక్టర్ వివరించారు.

# మంత్రాల పేరుతో మాయ చేస్తున్న కేటుగాళ్లు

- దొంగ స్వాముల ఇళ్లపై ఏకకాలంలో పోలీసుల దాడులు

**టి మీడియా, మే 31, రాజన్న సిరిసిల్ల:**

మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడుల పేరుతో ప్రజలను మోసం చేసే వారిపై దొంగ స్వాముల భరతం పట్టారు పోలీసులు. ఏకంగా బైండోవర్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడులకు సంబంధించిన వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు సీరియస్ యాక్షన్ షురూ చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదేశాలు ఇవ్వడంతో జిల్లా వ్యాప్తంగా మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేసే వారిపై దాడి చేశారు. దొంగ స్వాములు, బాబాల ఇండ్లు, స్థలాలపై ఏకకాలం లో దాడులు చేసి సోదాలు నిర్వహించారు. 11 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా, 9 మందిని బైండోవర్ చేశారు.కేసులు నమోదు అయిన బాబాలు, స్వాముల పేర్లను పోలీసులు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన దాడుల్లో జవ్వాజి ధనుంజయ్, అంబటి నర్సయ్య, బొమ్మేళ మల్లేశం, జాగిరి పర్శరాములు, గొట్టే రామస్వామి, వెంకట రాములు, శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్, ప్రవీణ్, కడమంచి రామస్వామిలపై కేసులు నమోదు చేశారు. మిగితా 9 మంది గొట్టే రవీందర్, రామకృష్ణ, దయాకర్, మహమ్మద్ మజర్, అన్నలదాస్ దశరథం, కంపెల్లి మహేష్, నడికుల నాగేంద్ర, టేకు నర్సయ్య, కడమంచి దుర్గయ్యలను ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు.



ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగంలో అడుగిడుతున్న పరిస్థితుల్లో ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవలే తప్ప మూఢనమ్మకాలు , చేతబడి, మంత్రాలు, నమ్మి ప్రజలు ఇబ్బందుల్లోకి వెళ్లవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముఖ్యంగా ఇలాంటివి నమ్మడం వల్ల ఆ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. ప్రతి వ్యక్తి చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనారోగ్యం పాలైన వ్యక్తులు భూత వైద్యులను ఆశ్రయించకుండా ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలని కోరారు. మంత్రాలు, మూఢనమ్మకాల నెపంతో దాడులకు, ఇతరత్రా హింసకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిరక్షరాస్యులతో పాటు కొంతమంది చదువుకున్న వారు కూడా ఈ మూఢనమ్మకాలకు లోనై ఆర్థికంగా, మానసికంగా ఎంతో నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో జిల్లా పోలీస్ శాఖ తరుపున , జన విజ్ఞాన వేదిక ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. చేతబడి, మంత్రాల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

## వాహనాలపై పడ్డ బండరాళ్లు.. ఒకరు మృతి

**టి మీడియా, మే 31, ఉత్తరాఖండ్:**



రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గంగోత్రి మార్గంలోని జాతీయ రహదారిపై దబ్రానీ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ బండరాళ్లు పడి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. సుమారు ఐదుగురు గాయాలపాలయ్యారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. గంగోత్రి జాతీయ రహదారిపై దబ్రానీ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం 12:59 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. భారీగా బండరాళ్లు కొండపై నుంచి జారి రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వాహనాలపై రాళ్లు పడటంతో ఒకరు ప్రాణాలు కల్పోయారు. సుమారు ఐదుగురు గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ఓ బొలెరో వాహనం, బైక్, మారుతీ 800 వాహనం, ట్రక్, జేసీబీ, వాటర్ ట్యాంకర్ ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, 108 అంబులెన్స్, రెవెన్యూ బృందం, డిజాస్టర్ క్యూఆర్‌టీ బృందాన్ని ఘటనా స్థలానికి తరలించారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల రాకపోకలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆ ప్రాంతంలో రాళ్లు పడుతుండటంతో ముందు జాగ్రత్త చర్యగా రహదారిని మూసివేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఇరిగేషన్ అధికారులు అవినీతి

- ఏసీబీకి దొరికారు

**టి మీడియా, మే 31, గండిపేట :**



నలుగురు ఇరిగేషన్ శాఖ అధికారులు ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఈఈ బన్సీలాల్‌తో పాటు ఇద్దరు ఏఈలు, సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్?కు చెందిన బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి తన ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు.నలుగురు ఇరిగేషన్ శాఖ అధికారులు ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఈఈ బన్సీలాల్‌తో పాటు ఇద్దరు ఏఈలు, సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం నలుగురిని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్?కు చెందిన బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి తన ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అనుమతి ఇవ్వడం కోసం ఇరిగేషన్ అధికారులు రెండున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతో ఉపేంద్రనాథ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పథకం రూపొందించుకున్నారు ఏసీబీ అధికారులు. ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇతోపాటు ఇద్దరు ఏఈ లను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఇంటి నిర్మాణం చేపట్టాలంటే రెండున్నర లక్ష రూపాయలకుగానూ అడ్వాన్స్?గా లక్షయాభై వేల రూపాయలను తీసుకున్నారు. సర్వే చేయడం కోసం సర్వేయర్ గణేష్ కూడా రూ.40 వేలు డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితులలో ఏ1 వద్ద నుండి రూ.65 వేలు, ఏ3 వద్దనుండి రూ.35 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు ఎసిబి అధికారులు తెలిపారు.

# పల్నాడు పరువుపోయింది..

- యూనిఫాం పవర్ ఏమిటో చూస్తారు
- ఎస్పీ మల్లికా గార్గ్

**టి మీడియా, మే 31,పల్నాడు :**

దేశం మొత్తం నవ్వుకునేలా పల్నాడు జిల్లా పరువుతీశారని, ఎన్నికల సందర్భంగా జరిగిన ఘర్షణలతో పల్నాడు పరువు పోయిందని ఎస్పీ మల్లికా గార్గ్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో %% పల్నాడు జిల్లా వినుకొండలో వందలాదిమంది పోలీసులు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పల్నాడు వరస్ట్ జిల్లా అనే ముద్ర పడిందని, దేశంలోనే ఆ పేరు వచ్చి ఉండొచ్చన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగిన ఘర్షణలు మళ్లీ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. పల్నాడు పేరు చెడగొట్టారని, పల్నాడు ప్రజలంటే కర్రలు, ఇనుపరాడ్లు పట్టుకొని రోడ్ల మీద తిరుగుతారని దేశమంతటా ప్రచారమైందని ఇలాంటి ఘటనలకు కారణమైనవారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. మాచర్ల, నరసరావుపేటల్లో జరిగిన గొడవలు దేశమంతటా మార్మోగాయని మలికా గార్గ్ ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలో జరిగిన ఘర్షణలతో ఇక్కడ ఏమి జరుగుతోందని దేశమంతటా గమనిస్తోందని, తన బ్యాచ్‌మేట్స్, కుటుంబ సభ్యులు, స్నేహితులు పల్నాడు ఫ్యాక్షన్ గురించే అడుగుతున్నారని రాష్ట్రంలో అత్యంత దారుణమైన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయన్నారు. పది రోజుల వ్యవధిలో 160 కేసులు నమోదు కావడాన్ని ఏ పోలీస్ అధికారి కోరుకోరన్నారు. పల్నాడు తర్వాత స్థానంలో ఉన్న జిల్లాలో 70 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఏ స్థాయిలో పల్నాడులో ఘర్షణలు జరిగాయో అర్థం చేసుకోవాలన్నారు.



**యూనిఫాం పవర్ ఏమిటో చూస్తారు : ఎస్పీ వార్నింగ్**

ఘర్షణల కేసుల్లో ఇప్పటి వరకు 1300 మందిని అరెస్టు చేశామని, 400 మందిపై రౌడీషీట్లు తెరిచి నట్టు ఎస్పీ ప్రకటించారు. పల్నాడు అల్లర్లలో నింది తుల్ని పెట్టేందుకు జైళ్ల సరిపోక రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పంపిస్తున్నట్లు చెప్పారు. గొడవల్లో జైళ్లకు వెళ తున్న వారంతా సామాన్యులేనని, నాయకులు మాత్రం డబ్బు, తెలివి తేటలతో బెయిల్ తెచ్చుకుని బయట తిరుగుతున్నారన్నారు. గొడవల్లో బలవుతున్నది సామాన్య ప్రజలేనని, నాయకుల కోసం మీ జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. కౌంటింగ్ రోజు ఎవరైనా తోక జాడిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని, యూనిఫాం పవర్ ఏమిటో చూస్తారని వార్నింగ్ ఇచ్చారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**టి మీడియా, మే 31,హైదరాబాద్ :**



గూడ్స్ రైలు బోగిలు పట్టాలు తప్పిన సంఘటన మల్కాజిగిరి సర్కిల్ ఉప్పరిగూడలో జరిగింది. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు కాజీపేట నుంచి సనత్‌నగర్‌కు బొగ్గులోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు ఉప్పరిగూడ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద అకస్మాతుగా నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి. బోగీలలోని కొంత బొగ్గు ట్రాక్ పక్కలో పడిపోయింది. గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పడంతో మరో ట్రాక్‌పైన వెళ్లే రైళ్లను అధికారులు అపివేశారు. రైల్వే సేఫ్టీ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితులను పరిశీలించి ట్రాక్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేశారు. ప్రమాదంపై రైల్వే ఉన్నత అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



## కేసీఆర్‌ను కలిసిన రాకింగ్ రాకేష్..

- తెలంగాణ తేజం పాటఆవిష్కరణ

**టి మీడియా, మే 31,హైదరాబాద్:**

కేసీఆర్ (కేశవ చంద్ర రమవత్) సినిమా హీరో,నిర్మాత రాకింగ్ రాకేష్ నిర్మించిన తెలంగాణ తేజం పాటను నంది నగర్ లోని నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు చరణ్ అర్జున్,యాంకర్ జోర్దార్ సుజాత,సింగర్ విహ,గీత రచయిత సంజయ్ మహేష్ లు , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిశారు. జబర్దస్త్ ఆర్టిస్ట్ రాకేష్ హీరోగా ఈ సినిమా రూపొందుతుంది. నిర్మాతగా కూడా ఆయన వ్యవహరిస్తున్నారు. కెసిఆర్ మీద ఉన్న అభిమానంతోనే ఆయన పేరుతో ఈ టైటిల్ రిజిస్టర్ చేస్తున్నట్లుగా రాకేష్ తెలిపారు. ఇప్పటికే ఒక షెడ్యూల్ మినహా సినిమా మొత్తం పూర్తయింది. అయితే కెసిఆర్ పేరుతో టైటిల్ మాత్రమే ఉందా లేదంటే కేసీఆర్ జీవిత విశేషాలు ఏమైనా ఈ సినిమాలో చూపించబోతున్నారా అనేది ఆసక్తిగా మారింది.

## కార్మికులకు న్యాయం చేయడమే లక్ష్యం

- బిఆర్ టియు రాష్ట్ర నాయకుడు గ్రహీత రవిసింగ్..

**టీ మీడియా, మే 31.బొల్లారం:**



మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా “ఇన్ ఫ్రా మార్కెట్ ఆర్ఎంసి ప్లాంట్ రెడీమిక్స్” రెడీ మిక్స్ డ్రైవర్ గా మున్నా లాల్, సికిందర్, సత్యానందర్, లాల్ బహదూర్, మచ్లాల్, అనే ఐదుగురు డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ కి రెడీమిక్స్ కంపెనీ వాళ్ళు జీతం ఇవ్వక ఇబ్బంది పెట్టారు దీంతో డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ ఓనర్స్ డ్రైవర్స్ ఐదుగురికి వేత్తనం రెండు లక్షల రూపాయలు, ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ఐదుగురికి ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఆరుగురు డ్రైవర్స్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్స్ దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఒక్కొక్కరికి 30 వేల/- రూపాయలు రాగా ఐదుగురికి కలిపి మొత్తం రెండు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్స్ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 7న జ్యువెలరీ పెరల్ అండ్ జెమ్ ప్రదర్శన

- హెచ్‌జేఎఫ్ అసోసియేషన్

**టి మీడియా, మే 31, హైదరాబాద్ :**

నగరంలోనీ హైటెక్స్‌లో జూన్ 7 నుంచి 9 వరకు 16వ ఎడిషన్ హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ అండ్ జెమ్ ఫెయిర్ (హెచ్‌జెఎఫ్)నిర్వహించనున్నట్టు ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్,హైటెక్స్ సిటీ జువెలరీ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేంద్ర తయాలు తెలిపారు. అమీర్‌పేటలోని ఓ హొటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. హైటెక్స్‌లో నిర్వహిస్తున్న మూడురోజుల ప్రదర్శనలో 350 మంది ఎగ్జిబీటర్లు 700 బ్రాండ్లకు చెందిన 2 లక్షలకు పైగా డిజైన్లు, కలెక్షన్లను ప్రదర్శించనున్నారని తెలిపారు. 8 వేల మంది సందర్శకులు వస్తారని అంచనా ఉందన్నారు. ఈ ప్రదర్శన కోసం భారతీయ రత్నాలు,ఆభరణాల మార్కెట్ విలువ 2023లో 43.71 బిలియన్లుగా అంచనా వేశారని, ఈ పరిశ్రమ ప్రతీ ఏడాది 17.35 శాతం పెరిగి 2030 నాటికి 133.96 బిలియన్లకు చేరవచ్చని తెలిపారు. ఈ ప్రదర్శనకు హైటెక్ సిటీ జ్యువెలరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (హెచ్‌జేఎంఏ) తెలంగాణ బులియన్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ఫెడరేషన్ (టీబీజేఏ) మద్దతును అందిస్తున్నాయని వైస్ ప్రెసిడెంట్ ముకేష్ అగర్వాల్, తెలంగాణ బులియన్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ జగదీష్ ప్రసాద్ వర్మ, ట్విన్ సిటీస్ జ్యువెలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కైలాష్ చరణ్ జి, తెలంగాణ పాన్ బ్రోకర్స్ జ్యువెలర్స్ అసోసియేషన్ పరస్మల్ రంక,పిఒటి మార్కెట్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ షెర్మల్ జైన్లు భాగస్వాములవుతూ తెలియజేశారు.

## ప్రజ్వల్ రేవణ్ణకు 6 రోజుల సిట్ కస్టడీ..

**టి మీడియా, మే 31, బెంగళూరు:**



అశ్లీల వీడియో కేసులో ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు కోర్టు 6 రోజుల సిట్ కస్టడీకి అప్పగించింది. 14 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని సిట్ కోర్టును కోరింది. ఆరు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. రేపటి నుంచి ఆరు రోజులు ఆయనను సిట్ పోలీసులు విచారిస్తారు. రేవణ్ణను మిస్సింగ్ మొబైల్ ఫోన్ విషయమై ఆరా తీయనున్నారు. ఫోన్, డేటా రికవరీ చేయాల్సి ఉంది. ప్రజ్వల్ రేవణ్ణను కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సిట్ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. నెల రోజులకు పైగా విదేశాల్లో తలదాచుకున్న రేవణ్ణ బెంగళూరు రాగానే ఐదుగురు మహిళా పోలీసులు అతనిని అరెస్ట్ చేసి హెడ్‌మూరికట్టిలోని సిట్ కార్యాలయానికి తీసుకువచ్చారు.

## పేలుతున్న ట్రాన్స్ ఫార్మర్లు..

- యూపీలో రెండ్రోజుల్లో 166మంది మృతి

**టి మీడియా, మే 31,ఉత్తరప్రదేశ్ :**



ఉత్తరప్రదేశ్‌లో విపరీతమైన వేడి వాతావరణం నెలకొంది. బులంద్‌షహర్‌లో గురువారం 48 డిగ్రీల సెల్సియస్‌తో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే సమయంలో రాష్ట్రంలోని పలు చోట్ల కరెంటు కోతలతో గందరగోళం నెలకొంది. గురువారం కరెంటు కోత కారణంగా విద్యుత్ శాఖపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్నో, ఝాన్సీ, లఖింపూర్ సహా పలు జిల్లాల్లో ప్రజలు బీభత్సం సృష్టించారు. రాయ్‌బరేలీలో కరెంటు కోతతో వ్యాపారులు ఆందోళనకు దిగారు. అయోధ్య, గోండాలో కూడా అలజడి చెలరేగింది. విద్యుత్ కోతకు గల కారణాలను వినియోగదారులకు తెలియజేయాలని పవర్ కార్పొరేషన్ చైర్మన్ ఆశిష్ గోయల్ అధికారులను ఆదేశించారు. గత రెండు రోజుల్లో యూపీలో వేడి 166 మంది ప్రాణాలను తీసింది. సెంట్రల్ యూపీలో వేడి, వేడిగాలుల కారణంగా 47 మంది చనిపోయారు. సెక్టార్ మేజిస్ట్రేట్, హెడ్ కానిస్టేబుల్, ముగ్గురు రైల్వే కార్మికులు, హోంగార్డు, ఇంజనీర్‌తో సహా వారణాసి, పరిసర జిల్లాల్లో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లో 11 మంది, కౌశాంబిలో తొమ్మిది మంది, ప్రతాప్‌గఢ్‌లో ఒకరు, గోరఖ్‌పూర్‌లో ఒక బాలికతో సహా ముగ్గురు మరణించారు. అంబేద్కర్ నగర్‌లో నలుగురు, శ్రావస్తి, గోండాలో ఒక్కొక్కరు వడదెబ్బకు మృతి చెందారు. ఝాన్సీలో వడదెబ్బ తగిలి ఆరుగురు చనిపోయారు. ఘజియాబాద్‌లో ఒక శిశువుతో సహా నలుగురు, ఆగ్రాలో ముగ్గురు, రాంపూర్, లఖింపూర్ ఖేరీ, పిలిభిత్, షాజహాన్‌పూర్‌లో ఒక్కొక్కరు మరణించారు. అయితే మరణాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. సహరాన్‌పూర్‌లోని శివాలిక్ కొండల్లో కూడా వేడి ప్రభావం చూపడం ప్రారంభించింది. ఘాజీపూర్‌లో ఎండ వేడిమి కారణంగా పవర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎప్పటికప్పుడు నీళు పోస్తూ చల్లబరుస్తున్నారు. ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగాయి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఆ ప్రాంతంలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదే సమయంలో రాష్ట్రంలో వేడిగాలులు వీస్తున్న నేపథ్యంలో ఆస్పత్రుల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రుల్లో శీతలీకరణ ఏర్పాట్లు చేయాలని, వడదెబ్బకు సంబంధించిన అన్ని మందులను సరిపడా నిల్వ ఉంచుకోవాలని సూచనలు చేశారు.

## 5 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

**టి మీడియా,మే 31,కొమురంభీం :**



జిల్లా ఆసిఫాబాద్ మండలం బురుగుడ గ్రామ బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద గల బ్యాగ్ లో 50 కేజీల నిషేధిత బీటీ త్రి విత్తనాలను పట్టుబడ్డాయి. పోలీసులు విచారించగా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన ప్రశాంత్ ఇంటిలో 4. 50 క్వింటాళ్ల (వాటి విలువ రూ. 12, 50, 00)పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగిందని పోలీసులు వెళ్ళడించారు.

## ప్రయివేటు స్కూళ్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు..

**టి మీడియా, మే 31, హైదరాబాద్ :**



డీఈవో గురువారం నగరంలోని ప్రయివేటు స్కూళ్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. యూనిఫామ్‌లు, షఉస్, బెల్టుల అమ్మకాలపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. స్కూల్ ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ కూడా అమ్మకూడదని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలో నడుస్తున్న ప్రభుత్వ, ప్రయివేటు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ స్కూళ్ళకు ఆదేశాలు వర్తిస్తాయని ఆదేశాల్లో పేర్కొన్నారు. ప్రయివేటు పాఠశాలల నిరంతర పర్యవేక్షణకు మండలస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులను ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు పాఠశాల కౌంటర్‌లో విక్రయాలు ఉంటే లాభాపేక్ష లేకుండా ఉండాలని పేర్కొన్నారు. అందుకే స్కూళ్లలో ఎలాంటి విక్రయాలు ఉండరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉల్లంఘనలు జరిపితే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

## అల్లర్లు,అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

- 144 సెక్షన్ అమలు
- ఎస్ఐ నాగేంద్రప్రసాద్

**టీ మీడియా,మే31, మహానంది**



ఎన్నికల కౌంటింగ్ సమయంలో అల్లర్లు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మహానంది మండలంలోని గ్రామాల్లో ఎన్నికల నియమావళిని అతిక్రమించి ఘర్షణలు, విజయోత్సవ ర్యాలీలలో పాల్గొన్నవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండకూడదని, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపార.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి చేయకూడదని, విజయోత్సవ ర్యాలీల పేరుతో రోడ్లపైకి వచ్చి, ప్రజలను రెచ్చగొట్టడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, ప్రజా స్వేచ్ఛకు ఆటంకాలు కలిగించడం, నిబంధనలు అతిక్రమిస్తే, అమలులో ఉన్న పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని, నాన్ బెయలబుల్ కేసులతో పాటు, రౌడీ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు. ఎటువంటి వివాదాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళ్ళకుండా, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,మే 31,గోదావరిఖని ప్రతినిధి:**



ఇటీవలే ఆర్ జీవన్, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 11 ఇంక్లైన్ సింగరేణి కార్మికుడు రాసపల్లి నాగరాజు కుటుంబాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ శుక్రవారం పరామర్శించారు. నాగరాజు చిత్రపటానికి నివాళులు అర్పించారు. నాగరాజు కుటుంబ సభ్యులను ఓదార్చిఅండగా ఉంటానని తెలిపారు. ఆయనతోపాటు కాలువ లింగస్వామి, కార్పొరేటర్ ఎండి ముస్తఫా, రాము, ఉదయ్ రాజ్, రాజ్కుమార్, తదితరులు ఉన్నారు.

# ఇష్టారాజ్యంగా పెట్రోల్ బంక్‌ల యాజమాన్యాలు

- ఇబ్బందుల్లో వినియోగదారులు
- నాణ్యత ప్రమాణాలు కరువు



**టి మీడియా, మే 31, ఉండవల్లి:**
పెట్రోల్ బంక్‌ల యజమానులు నిబంధనలు గాలికి వదిలేస్తున్నారని వినియోగదారులు పేర్కొం టున్నారు. దీనికి తోడు అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమంగా యజమానులు సొమ్ము చేసుకునేందుకు వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అధికారులకు మామూలు ముట్టు చెప్తే చాలు%ొ% పలకరించే దాఖలాలు లేవన్న విమర్శలు లేకపోలేదు.
నాణ్యత ప్రమాణాలు కరువు..అల్లంపూర్ చౌరస్తాలో పుట్టగొడుగుల్లా పెట్రోల్ బంక్‌లు వెలిశాయి. సంపాధనే ధ్యేయంగా పెట్రోల్ బంకులు యజమానులు కల్తీ చేస్తూ వాహన దారులను మోసగిస్తున్నారు. అల్లంపూర్ వెళ్లే పెట్రోల్ బంక్‌లు పెట్రోలు నాణ్యత లేదని పలుమార్లు అడిగిన యజమాన్యం పట్టించుకోక పోవడంతో నాణ్యత పై పరిశీలించాలని వినియో దారులు అధికారులను కోరుతున్నారు.

**పేపర్ ఆయిల్ లేకపోవడం..**
పెట్రోల్ బంకుల వద్ద నాణ్యత పరిశీలన కోసం పేపరు క్వాలిటీ లేకపోవడంతో యజమానులు పరిశీలించడం లేదనేది పలువురు పేర్కొంటున్నారు. పెట్రోల్ , డీజిల్ ధరలు బోర్డు నమూనా సక్రమంగా లేకపోవడంతో లైసెన్స్ దారులు లేకుండా పేరుకు మాత్రమే లైసెన్స్ పేరు పెట్టుకొని నడుపుకోవడం జరుగుతుంది. ప్రతి పెట్రోల్ బంక్‌ను సివిల్ సప్లై నుంచి అనుమతి పొందిన డీలర్ అమ్మకాలు చేపట్టాలి. పౌరసరఫరాల శాఖ నిబంధనలు ఉల్లం ఘిస్తూ పెట్రోల్ బంకులు యజమానాల్లో ఇష్టాను సారంగా నిర్వహిస్తున్నారు. వినియోగదారులకు డీజిల్, పెట్రోల్ గ్రామాలకు తరలించి ఏజెంట్ల ద్వారా క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. అధిక రేట్లకు అమ్ముకుంటూ గ్రామీణ ప్రాంతంలోనూ వాహనాలకు పెద్ద మొత్తంలో సరఫరా జరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షణ చేసి పెట్రోల్ బంకుల పై యాజమాన్యాల పెత్తనం, ఇబ్బందులను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

**సౌకర్యాలు కరువు..**
పెట్రోల్ బంకులలో సౌకర్యాలు లేక వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. మూత్రశాలలు , మరుగుదొడ్లు , నీటి సౌకర్యాలు తదితర వంటివి ఏర్పాటు చేయాల్సి ఉండగా యజమాన్యాలు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. పెట్రోల్, డీజిల్ కోసం గంటలతరబడి నిరీక్షించే పరిస్థితులు నెలకొన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పెట్రోల్, డీజిల్ బ్లాక్‌లో..**
పెట్రోల్, డీజిల్ గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణదారులకు తరలించి బ్లాక్‌లలో విక్రయి స్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అధిక రేట్లకు అమ్ముకొని గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నచిన్న దుకాణదారులు లీటర్ పై నలభై రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. పెట్రోల్ బంక్ యజమానులు షార్టేజ్ ఉన్నదని వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**కొలతల్లో మోసాలు..**
పెట్రోల్.. డీజిల్ బంకులలో కొలతలలో మో సాలు కొనసాగిస్తూ. వినియోదారులను మోస గిస్తున్నారని, కొలతలు వేయడంలో యజ మాన్యాలు పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక వినియో దారులు నష్టాల్లో మునిగిపోతున్నారు. కొల తల్లో నాణ్యత ప్రమాణాల్లో ధర నియంత్రణలో. అధికా రులు పట్టిక ఏర్పాటు చేయాల్సి ఉండగా. అవే మీ కనబడకుండా దాపరికంగా ఏర్పాటు చేసి నిర్వ హణ కొనసాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**అపరిశుభ్రంగా బంక్‌లు ..**
పెట్రోల్ బంక్‌ల నిర్వహణలో యజమాన్యాలు లేకుండానే సిబ్బంది ద్వారా నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రంగా మారి చెత్త చెదారంతో పెట్రోల్ బంకుల ముందు ఈగలు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో వర్షాలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బంకుల సమీపంలో తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వా ధికారులు చర్యలు తీసుకోవాలని వినియోదారులు కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన బొల్లారం కాంగ్రెస్ నాయకు లు



**టీ మీడియా,మే 31, హైదరాబాద్ :**
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి , బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి పి.లక్ష్మారెడ్డి శుక్రవారం నగరంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని స్థానిక మున్సిపల్ నాయకులు ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీలోని సమస్యలపై మంత్రికి వివరించారు.



## ఉద్యోగికి ప్రజలకు చేసిన సేవలే కీర్తి కిరీటాలు

**టీ మీడియా, మే 31, మహానంది:**
ఉద్యోగికి ప్రజలకు చేసిన సేవలే కీర్తి కిరీటాలని వైద్యులు డాక్టర్ భగవాన్ దాస్ పేర్కొన్నారు. ఎం. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి హెచ్ ఎన్గా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ చేసిన డి. పుష్పలీలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధి నిర్వహణలో నిబద్ధత నిజాయితీగా ఖచ్చితత్వంతో చేసిన సేవలు ఎప్పటికీ కీర్తింపబడతాయని పేర్కొన్నారు. ఆమె ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలో కాలంలో ఎలా కష్టపడుతూ గ్రామాలకు చేరారో వివరించారు. ఆమెకు బంగారు ఉంగరాన్ని కానుకగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె ఎస్ పి. శ్రీనివాసులు, విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ నటరాజ్, ఎంపీహెచ్ఈవోలు బీసీ హుస్సేన్ రెడ్డి, జగదీశ్వరప్ప, విజయ్ రెడ్డి, గోవిందరెడ్డి, గిడ్డమ్మ, జ్యోస్పినా, స్వరూప, భార్గవి, అరుణ,పలు వైద్య శాలలకు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కార్ సొమ్ముఖల్లాస్

- మరుగుదొడ్ల బిల్లులు కాజేసిన చైర్మన్, కమిషనర్లు

**టి మీడియా,మే 31,డోన్:**




ప్రభుత్వాధికారులు మనోళ్లయితే ఏ వ్యవహారమైనా నో ఫికర్? పైసలాశ చూపి.. టకటకా సంతకాలు చేయించుకుంటారు. చకచకా ఫైళ్లు ముందుకెళ్లేలా చేసుకుంటారు. ఇక్కడ కాంట్రాక్టర్లు లేరు, కమీషన్లు లేవు. ఏకంగా ఛైర్మన్‌తో కలిసి అధికారులే సొంతం నాకేశారు. సరిగ్గా.. డోన్‌మునిసిపల్ కార్యాలయాల్లో ఇదే జరిగింది. కాసులకు కుమ్మక్కయిన అధికారులు.. మరుగు దొడ్లకు కేటాయించిన నిధులనే నొక్కేశారు. సర్కార్ సొమ్మును ఖల్లాస్ చేశారు.ప్రజల నుండి పన్ను రూపంలో వసూలు చేసిన డబ్బును అధికారులు మంగళం పాడేశారు. పట్టణానికి, ప్రజలకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయకుండా మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్‌తో కలిసి తమ అవసరాలకు వాడేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద వచ్చే వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు కాజేశారు. అది చాలాదనట్లు కార్యాలయంలో ఉన్న వాహనాలకు దొంగ డీజిల్ బిల్లులు పెట్టీ అక్షరాల 27 లక్షల రూపాయలు నొక్కేశారు. విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఏకంగా ముగ్గురు పురపాలక కమిషనర్ల తోపాటు 15 మంది ఉద్యోగులపై నంద్యాల జిల్లా డోన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.2014 నుండి2019 సంవత్సరంలో పనిచేసిన డోన్ మునిసిపల్ కమిషనర్లు సిబ్బంది కుమ్మక్కై అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఈమేరకు విజిలెన్స్ అధికారులు విచారణలో బయటపడింది. దీంతో ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ జయరాం ప్రభుత్వ ఆదేశాలు మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి తోపాటు ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు, 15 మంది సిబ్బందిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పట్టణ పోలీసులు, విజిలెన్స్ అధికారులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ జయరాం అందుబాటులో లేకపోవడం పోలీస్ అధికారులను సమాచారం కోరడంతో రెండు రోజుల తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని డోన్ పోలీస్ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## పాలిస్ స్టేషన్ లో ఏసీబీ సోదాలు

- సిఐ,ఎస్ ఐ అరెస్ట్

**టి మీడియా,మే 31,హైదరాబాద్:**
నగరంలోని కుషాయిగూడలో యాంటీ కరప్షన్ బ్యూరో( ఏసీబీ) దాడులు చేసింది. మే 31వ తేదీ శుక్రవారం కుసాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.కుషాయిగూడ పోలిస్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి. వీరాస్వామి, ఎస్ఐ షఫిలను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. ఓ ల్యాండ్ కేసును క్లోజ్ చేయడానికి 3 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వేశారు.
ఈ క్రమంలో పోలీస్ అధికారులు ఇద్దరు వ్యక్తులను పంపించి రూ.3లక్షలు లంచం తీసుకున్నారు. ఆ తర్వాత ఏసీబీ.. కుసాయిగూడ పోలీస్ స్టేషన్ పై దాడులు చేశారు. రూ. 3 లక్షలు లంచం డబ్బులు తీసుకుంటూ పోలీసు అధికారులు.. ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్, ఓ కానిస్టేబుల్ లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.. విచారిస్తున్నారు. పోలీస్ స్టేషన్ లో ఏసీబీ సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ సోదాలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిఘా నీడలో భారత్-పాకిస్తాన్ టి20 ప్రపంచకప్ మ్యాచ్..!



**టీ మీడియా,మే 31,న్యూయార్క్:**
అమెరికా గడ్డపై తొలిసారి జరగనున్న టి20 ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం అటు ఐసిసి %-% ఇటు పోలీసులు కట్టుదిట్టమైన నిఘాల మధ్య భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యంగా జూన్ 9వ తేదీన భారత్, పాకిస్తాన్ మధ్య ఇక్కడి 'నాసా కౌంటీ క్రికెట్ స్టేడియం'లో జరిగే మ్యాచ్ భద్రతకు సంబంధించి అధికారులు అదనపు దఅష్టి పెట్టారు. ఈ మ్యాచ్‌కు తీవ్రవాద ముప్పు ఉన్నట్లు సమాచారం ఉండటంతో అన్ని వైపుల నుంచి పోలీసులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు.

**'వుల్ఫ్ అటాక్' తరహా దాడులకు ఆస్కారం : పోలీస్ ఉన్నతాధికారి**
గతంలో ఎన్నడూ చూడని భద్రతా ఏర్పాట్లు ఇక్కడ కనిపించబోతున్నాయి అని ఒక పోలీస్ ఉన్నతాధికారి చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో పెద్ద సంఖ్యలో జనాలను లక్ష్యంగా చేస్తూ ఏక వ్యక్తి చేసే 'వుల్ఫ్ అటాక్' తరహా దాడులకు ఆస్కారం ఉందని భావిస్తుండటంతో వాటిని నివారించేందుకు అడుగడుగునా పోలీసులను మోహరిస్తున్నారు. మ్యాచ్ జరిగే రోజు ఐసన్ హౌవర్ పార్క్ పరిసరాలన్నీ పోలీసుల ఆధీనంలో ఉంటాయి.

**ఉదాసీనత ప్రదర్శించబోం : పోలీస్ కమిషనర్ ప్యాట్రిక్ రైడర్**
తాము ఏ విషయంలో కూడా ఉదాసీనత ప్రదర్శించబోమని నాసా కౌంటీ ఎగ్జిక్యూటివ్ బ్రూస్ బ్లేక్‌మన్, పోలీస్ కమిషనర్ ప్యాట్రిక్ రైడర్ వెల్లడించారు. ప్రతీ రోజూ నాసా కౌంటీ సహ ఇతర నగరాలకు కూడా బెదిరింపు కాల్స్ వస్తుంటాయని, తాము ఏ ఒక్కదాన్ని తేలిగ్గా తీసుకోబోమన్నారు. అన్నింటినీ సీరియస్‌గా పరిశీలిస్తామని చెప్పారు. అందుకే భారత్, పాక్ మ్యాచ్ జరిగే రోజు అదనంగా పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా నియమించామని తెలిపారు. ఆ రోజు స్టేడియంలో కనీవినీ ఎరుగని భద్రతతో అభిమానులంతా సురక్షితంగా ఉంటారని హామీ ఇస్తున్నానని రైడర్ చెప్పారు. మరోవైపు ఐసీసీ కూడా ప్రేక్షకుల భద్రతే తమకు ముఖ్యమని, ఈ విషయంలో స్థానిక పోలీసులతో కలిసి పని చేస్తున్నామని పేర్కొంది.

**భారత జట్టు సుదీర్ఘ సాధన**
తొలి రోజు ఫిట్‌నెస్ ట్రెయినింగ్‌పైనే దఅష్టి పెట్టిన భారత క్రికెట్ జట్టు రెండో రోజు పూర్తి స్థాయి నెట్ ప్రాక్టీస్‌కు హాజరైంది. ఆటగాళ్లంతా దాదాపు మూడు గంటలపాటు సాధన చేశారు. నాసా కౌంటీ గ్రౌండ్‌కు దాదాపు ఐదు మైళ్ల దూరంలో ఉన్న కాంటియాగ్ పార్క్‌లో ఈ ప్రాక్టీస్ సాగింది. ఇక్కడ ఆరు డ్రాప్ ఇన్ పిచ్‌లు ఉండగా భారత్ మూడు పిచ్‌లను వినియోగించుకుంది. రెండు పిచ్‌లపై బ్యాటర్లు సాధన చేయగా, మరో పిచ్‌ను బౌలింగ్ కోసమే టీమిండియా కేటాయించింది. రోహిత్, గిల్, సూర్యకుమార్, పాండ్యా, దూబే, పంత్, జడేజా బ్యాటింగ్‌లో శ్రమించారు. కోహ్లి ఇంకా జట్టుతో చేరకపోగా%ొ% ఆలస్యంగా అమెరికాకు వచ్చిన యశస్వి జైస్వాల్, సంజూ సామ్సన్, రింకూ సింగ్, యుజువేంద్ర చహల్ మాత్రం సాధనకు దూరంగా ఉన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

- కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలి



**టీ మీడియా,మే 31,గోదావరిఖని ప్రతినిధి:**
రామగుండం లో పర్యటిస్తున్న సింగరేణి చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, లాభాల వాటా ఇవ్వాలని పి ఎస్ సి డబ్ల్యూ యు, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పిఎస్సి డబ్ల్యు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 53 డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులు చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నామమాత్రంగా రోడ్లు, భవనాల శాఖకు చెందిన జీవోను అమలు చేస్తూ సింగరేణి యాజమాన్యం చేతులు దులుపుకుందన్నారు. ఎన్టిపిసి సంస్థలో కూడా అలాగే నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ ఉద్యోగుల కంటే అతి తక్కువ వేతనాలు పొందుతున్న పరిస్థితి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఉందన్నారు. సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులంతా పిల్లలను చదివించుకోలేక ఇంటి అద్దెలు కట్టలేక ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాన్ని సైతం అమలు చేయలేని కారణంగా నామమాత్రపు రోడ్స్, బిల్డింగ్ కార్మికులకు చెల్లించే జీవోను సింగరేణి యాజమాన్యం అమలు చేస్తూ కాంట్రాక్ట్ కార్మికులను ఆర్థికంగా నష్టానికి గురి చేస్తుందన్నారు .కార్మికులకు చట్టబద్దంగా రావలసిన సౌకర్యాలు సైతం అమలు చేయడం లేదన్నారు. లీవులు, పండుగ సెలవులు లాంటి కనీస హక్కులు సైతం సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు, పెర్మనెంట్ కార్మికులు సమిష్టి కృషితో ప్రతి మూడు ఏటా సింగరేణి సంస్థకు లాభాలు వస్తున్నాయన్నారు. ఈ లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. కనీసం స్వీట్ బాక్స్ అయినా నోచుకోని దుస్థితి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులదన్నారు. సింగరేణి కి వస్తున్న లాభాలలో కూడా కాంట్రాక్ట్ కార్మికులకు వాటాకూడా ఉన్నదని మర్చిపోకూడదు అన్నారు. వారి శ్రమను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఎన్నికల అనంతరం ప్రకటించే లాభాల వాటలో కాంట్రాక్ట్ కార్మికులకు వాట చెల్లించాలని కోరారు. సింగరేణిలో సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న నైపుణ్యం గల కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇచ్చే విధంగా టెండర్లను మార్పులు తేవాలని కోరారు. ఐదు సంవత్సరాల సీనియార్టీ కలిగిన కాంట్రాక్ట్ కార్మికులకు అండ్ స్కిల్డ్ వేతనాల నుండి సెమిస్కిల్ వేతనాలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి కార్మికునికి అలవెన్స్ ల రూపేనా జాతీయ సెలవులు, లీవులు ఇతర చట్టబద్ధత హక్కులు అమలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2013లో జరిగిన ఒప్పందం ప్రకారం గా ఐ పవర్ కమిటీ వేచనాలను సైతం సింగరేణిలో ప్రతి ఒక్క కార్మికులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేందర్, సారయ్య, మహేష్ తదితరు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్యాలయంను సందర్శించిన చిన్నారెడ్డి



**టీ మీడియా, మే 31, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్యాలయం ను సందర్శించిన అక్కడున్న వ్యవసాయ అధికారులతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ కార్యాలయంలో అందుబాటులో ఉన్న విత్తనాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శేఖర్, శ్రీనివాసులు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కల్యాణ్ అరెస్ట్



**టి మీడియా, మే 31,హైదరాబాద్ :**
పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ రాష్ట్రంలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. గొర్రెల స్కామ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ అరెస్ట్ అయ్యారు.శుక్రవారం ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే కేసులో కల్యాణ్‌తో పాటు పశుసంవర్ధక శాఖ మాజీ సీఈవో రాంచందర్‌ను సైతం అరెస్ట్ చేసిన పోలీసులు ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ స్కీమ్‌లో రూ.2.10 కోట్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించిన ఏసీబీ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్‌తో పాటు మరికొందరిపై కేసులు నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన ఏసీబీ..తాజాగా మాజీ మంత్రి ఓఎస్డీని అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల నేపథ్యంలో కొంత కాలంగా సైలెంట్‌గా ఉన్న ఏసీబీ.. లోక్ సభ ఎలక్షన్స్ ముగియడంతో ఈ కేసులో దూకుడు పెంచింది. గొర్రెల పంపిణీ కేసులో ఏసీబీ మరోసారి జోరు పెంచడంతో నెక్స్ట్ అరెస్ట్ అయ్యేది ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## తల్లిపాలతో వ్యాపారం.. వేలల్లో ఆదాయం

- దర్యాప్తులో కీలక విషయాలు



**టి మీడియా,మే 31,చెన్నై:**
మహానగరంలో తల్లిపాలతో వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. 200మిల్లీ లీటర్ల తల్లిపాలు వెయ్యిరూపాయలు వరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమ దందాపై కొందరు స్థానికులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ఫిర్యాదులపై అధికారులు అప్రమత్తమయ్యారు. చట్టవిరుద్ధంగా తల్లిపాలను విక్రయిస్తున్న షాపులపై దాడులు నిర్వహించారు. చెన్నైలోని ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు మాధవరంలోని తల్లి పాలను రూ.500 చొప్పున విక్రయిస్తున్న దుకాణంపై దాడి చేశారు. ముత్తయ్య అనే వ్యక్తికి చెందిన వ్యాక్సిన్ స్టోర్‌ను సీల్ చేశారు. 50 బాటిళ్ల తల్లి పాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనపరుచుకున్న చేసిన తల్లి పాలను పరీక్ష కోసం చెన్నై గిండీలోని కింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ %డ% రీసెర్చ్‌కు పంపారు. ముత్తయ్య తల్లి పాలను ఎలా పొందాడు, ఎన్నాళ్ల నుంచి ఈ వ్యాపారం కొనసాగిస్తున్నాడు అనే దానిపై దర్యాప్తు చేపట్టారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా తల్లిపాల విక్రయాలను నిషేధిస్తున్నట్లు జిల్లా ఆహార భద్రత అధికారి మరోసారి స్పష్టం చేశారు.ముత్తయ్య ప్రొటీన్ పౌడర్ విక్రయానికి లైసెన్స్ తీసుకుని ఆ ముసుగులో తల్లి పాలను బాటిళ్లలో పెట్టి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. బాటిల్స్‌లోని తల్లి పాలు ఎవరి వద్ద నుండి పొందారనేదానిపై కూపీలాగుతున్నారు. ఈ దాడిలో తల్లి పాలను దానం చేసే మహిళల పేర్లు, వారి ఫోన్ నంబర్లతో కూడిన నోట్‌బుక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆ నంబర్లకు కాల్ చేసి ముత్తయ్య చెప్పిన వివరాలు సరైనవేనా అని దర్యాప్తు చేపట్టారు. తల్లి పాలను నిల్వ చేయడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను కూడా అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇలా దీర్ఘకాలం నిల్వ చేయడంవల్ల సూక్ష్మజీవులు, బ్యాక్టీరియా పెరిగి లేని పోని అనారోగ్యాలకు కారణం అవుతుందని చెప్పారు. అలాగే తల్లి పాలలో ఉండే సహజ ప్రొటీన్లు నశిస్తాయని వివరించారు. అందుకే తల్లి పాలను సీసాలలో అమ్మడం నిషేధించడమైనదని పేర్కొన్నారు.



## ధనిక అభ్యర్థులు తెలుగువారే

- మొదటి స్థానంలో టిడిపి
- మూడు,నాలుగు స్థానాల్లో జనసేన, బిఆర్ఎస్
- చివరిస్థానంలో సిపిఎం
- అగ్రస్థానంలో ఎపి ఆఖరున కేరళ

**టి మీడియా,మే 31,న్యూఢిల్లీ :** అత్యధిక సంఖ్యలో శత కోటీశ్వరులను లోక్‌సభ ఎన్నికల బరిలోకి దింపిన ఘనత తెలుగు రాష్ట్రాలకు దక్కింది. వివిధ రాష్ట్రాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ (ఎడిఆర్) సంస్థ ఈ మేరకు ఒక నివేదికను ప్రకటించింది. వ్యక్తిగతంగా అభ్యర్థుల సగటు ఆస్తులు, పార్టీల వారీగా అభ్యర్థుల సగటు ఆస్తులు రాష్ట్రాల వారీగా అభ్యర్థుల సగటు ఆస్తులు ఇలా మూడు విభాగాల్లోనూ తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీలే అగ్రస్థానంలో నిలిచాయి. ఆస్తుల లెక్కలకు సంబంధించి రూపొందించిన ఈ నివేదికలో వైఎస్ఆర్‌సిపి ఎనిమిదవ స్థానంలో ఉండగా, సిపిఎం చివరి స్థానంలో ఉంది. అత్యధికంగా ధనిక అభ్యర్థులను నిలిపిన పార్టీల్లో తెలుగుదేశం పార్టీ మొదటి స్థానంలో నిలిచింది. ఆ పార్టీ అభ్యర్థుల సగటు ఆస్తులు 416 కోట్ల రూపాయలుగా ఎడిఆర్ తేల్చింది. 82 కోట్ల రూపాయల సగటుతో జనసేన మూడవ స్థానంలోనూ, 54 కోట్ల రూపాయల సగటుతో బిఆర్ఎస్ నాల్గవ స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో 94 కోట్ల రూపాయలతో జనతాదళ్ (ఎస్) ఉంది. గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలోకి దిగిన పెమ్మసాని చంద్రశేఖర్ 5,706 కోట్ల రూపాయలతో దేశంలోనే అత్యంత ధనిక అభ్యర్థిగా రికార్డుల కెక్కారు. తెలంగాణలోని చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి బిజెపి తరపున ఎన్నికల బరిలోకి దిగిన కొండా విశ్వేశ్వరరెడ్డి దేశంలోనే రెండవ ధనిక అభ్యర్థి! ఈ నియోజకవర్గం నుండే కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న గడ్డం రంజిత్ రెడ్డి 436 కోట్ల రూపాయల ఆస్తులతో ధనిక అభ్యర్థుల జాబితాకెక్కారు. ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఒక్కో అభ్యర్థికి 21 కోట్ల రూపాయల ఆస్తులు, తెలంగాణలో సగటున 14 కోట్ల రూపాయల ఆస్తులున్నట్లు ఎడిఆర్ పేర్కొంది. అదే, కేరళలో అభ్యర్థుల సగటు ఆస్తుల విలువ 2.3 కోట్ల రూపాయలుగా ఉంది